క్లుప్తంగా

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులన సత్కరిస్తున్న గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు

చీపురుపల్లి: పట్టణంలోని వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయుడు రఘుపతినాయుడులను పాఠశాల ప్రస్తుత హెచ్ఎం ఎన్.బలరాం నేతృత్వంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వలిరెడ్డి రవీంద్రనాయుడు, గ్రామ పెద్దలు పోలీసు, సీతారాం, నీలకంఠం, సత్యం పాల్గొన్నారు.

భీమవరం వెళ్లి పింఛన్ అందజేత



గౌరమ్మకు పింఛన్ దబ్బులు అందజేస్తున్న వలంటీర్ రఘు

గుర్ల: మండలంలోని దేవునికణపాకకి చెందిన రెడ్డి గౌరమ్మ అనారోగ్యంతో భీమవరంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పింఛను లబ్ధిదారు కావడంతో వలంటీర్ రఘుబాబు శుక్రవారం భీమవరం వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశారు. అంత దూరం వచ్చి పింఛన్ డబ్బులు ఇవ్వడంతో గౌరమ్మ చాలా సంతోషం వ్యక్తం చేసింది.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



మాట్లాడుతున్న రామకృష్ణ

జామి: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సామాజిక, ప్రవర్తన మార్పు సమచార వ్యవస్థ (ఎస్‌బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలో భీమసింగిలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతను వివరించారు. శిశువుకు తల్లి పాలివ్వడం వలన తల్లికి మానసిక తృప్తితో పాటు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా నియంత్రిస్తుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడం వలన బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.కృష్ణవేణి, ఏఎన్ఎం అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం పొలంబడి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ రవీంద్ర

శృంగవరపుకోట: రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సూచనలు, సలహాలు అందించేందుకు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అన్నారు. మండలంలో తిమిడి గామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మట్టి పరీక్షల ఆవశ్యకత, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవడం వల్ల ఖర్చు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో వీఏఏలు రవి, వివేక్, భాస్కర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుష్మ

గజపతినగరం: సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ అన్నారు. ముచ్చర్ల గ్రామంలో సచివాలయం వద్ద శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 93 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ హర్ష ప్రియ, ఆరోగ్య కార్యకర్త శర్వాని, ఆశాలు జ్యోతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య
- ఆర్.రామచంద్రాపురంలో సచివాలయ భవనం ప్రారంభం



దత్తిరాజేరు: సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

దత్తిరాజేరు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని ఆర్.రామచంద్రాపురంలో ఉపాధిహామీ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బేత రవి, బాలి తిరుపతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని తెలియజే బుక్‌లెట్లు అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అర్హులకు పథకాలు అందక ఎన్నో



దత్తిరాజేరు: గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

ఇబ్బందులు పడేవారని, లంచాలు ఇస్తే కాని పనులు జరిగేవి కాదని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. అర్హుల ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, కాలువలు, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేయాలని సర్పంచ్ బేత శ్రీదేవి, ఎంపీటీసీ బాలి జయమ్మ, గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. మూడు నెలల్లో అన్ని పనులు చేయిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీను, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ గురుమూర్తి, మండల ఇంజినీరింగ్ అధికారి టి.రమ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎం.లింగాలవలసలో 'గడపగడపకు..'

దత్తిరాజేరు: మండలంలోని ఎం.లింగాలవలసలో శనివారం ఉదయం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుంటారన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

నేడు ముద్దూరు సచివాలయం ప్రారంభోత్సవం

బొండపల్లి: మండలంలోని ముద్దూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శనివారం సాయంత్రం ప్రారంభిస్తారని ఎంపీపీ చల్లా చలంనాయుడు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని కోరారు.

షిర్డీసాయి పాదుకలకు ప్రత్యేక పూజలు

గజపతినగరం: షిర్డీ సాయిబాబా పాదుకలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాబా భక్తుడైన శ్రీకాంత్ నాగిరెడ్డి వాటిని షిర్డీ నుంచి శుక్రవారం ఇక్కడకు తీసుకుని రాగా పురిటిపెంట, గజపతినగరం గ్రామస్తులు వాటిని దర్శించుకుని పూజలు చేశారు. పాల్తేరులోని కల్యాణ మండపంలో ఉంచిన బాబా పాదుకలను ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, పురిటిపెంట-1,2 ఎంపీటీసీలు మండల సూర్యకళ, రేగ లత, జిల్లా శిష్టకరణ సంఘం సెక్రటరీ రేగ సురేష్(గోవింద), తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావు బాబా పాదుకలకు



బాబా పాదుకలను దర్శించుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు

పూజలు చేశారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నసమారాధన చేశారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న బ్రాంచి మేనేజర్ ప్రీతి మానస

గుర్ల: ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా ఉండాలని డీసీసీబీ మేనేజర్ ప్రీతి మానస అన్నారు. మండలంలోని పాలవలసలో ఆర్థిక లావాదేవీలపై శుక్రవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీసీసీబీలో డిపాజిట్లపై 8.7శాతం వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే గృహ, వాహన, విద్యారుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ నంబరు చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది, గూడేం సొసైటీ సీఈఓ శీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు ప్రారంభం

వేపాడ: కరకవలస గ్రామంలోని ప్రధాన వీధిలో సీసీరోడ్డును ఎంపీపీ సత్యవంతుడు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధిలో గుంతలు పడడంతో వర్షపునీరు, వాడుకనీరు వీధిలో నిలిచిపోవడంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది పడేవారు. సీసీరోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరడంతో మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో రోడ్డు నిర్మించారు. సమస్యకు పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దుల్ల అప్పన్న, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఎంపీటీసీ సత్యనారాయణ, చామలాపల్లి సర్పంచ్ సతీష్, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

పౌష్టికాహారంతో ఆరోగ్యం



దత్తిరాజేరు: పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు



చీపురుపల్లి రూరల్: రేగటి అగ్రహారంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న ఎంపీటీసీ రాంబాబు



బొండపల్లి: గొట్లాంలో టేక్ హోం రేషన్‌ను పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ రమణ

దత్తిరాజేరు: గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. ఆర్.రామచంద్రపురం అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ బేత శ్రీదేవి, ఎంపీటీసీ బాలి జయమ్మతో కలిసి శుక్రవారం గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ సరుకులు (వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే అటుకులు, పాలు, కోడిగుడ్లు, బియ్యం, పప్పు, నూనె, బెల్లం, రాగిపిండి, చెక్కీలు తదితర 11 రకాల సరుకులను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, అపర్ణ, ఇందిరాభవాణి పాల్గొన్నారు.

చీపురుపల్లి రూరల్(గరివిడి): గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తోందని రేగటి అగ్రహారం ఎంపీటీసీ కడుమల రాంబాబు అన్నారు. గరివిడి మండలం రేగటి అగ్రహారంలో అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొండపల్లి: గొట్లాం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ (వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు)ను పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ శుక్రవారం పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 11 రకాల పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీఓ ఉమాభారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రాచకిండాం పీఏసీఎస్ చైర్మన్‌గా సతీష్

బొండపల్లి: రాచకిండాం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా ఉన్న గొల్లుపాలెం గ్రామానికి చెందిన గొల్లు సతీష్‌ను మరో ఆరు నెలల పాటు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తనకు మరోసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీవీ ప్రభూజీ, పార్టీ ముఖ్యనాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కొత్తవలస జంక్షన్‌లో పారిశుద్ధ్య పనులు



పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

కొత్తవలస: కొత్తవలస మూడు రోడ్ల జంక్షన్‌లో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సుమారు 10 మంది కార్మికులు డ్రైనేజీల్లో పూడికలు తొలగించారు. డ్రైనేజీల్లో పూడికలు పెరిగిపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు మురుగునీరు రోడ్లపైకి చేరి నిలిచిపోయింది. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. డ్రైనేజీల్లో పూడికలు తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియామక పత్రం అందజేత

గజపతినగరం: మండల కేంద్రమైన గజపతినగరంలో కోనేటిగట్టు కాలనీలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టుకు ఎంపికైన దొడ్డిగల ఉమాకు స్థానిక సర్పంచ్ నరవ కొండమ్మ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఇక్కడ వలంటీర్‌గా పనిచేసిన కె.లక్ష్మికి వివాహమై అత్తవారి ఇంటికి వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఉమాను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కర్రి రామునాయుడు, పంచాయతీ సెక్రటరీ రమణ, కర్రి నానాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ పరిసరాల పరిశీలన



రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న విశాఖ లైన్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, తదితరులు

విజయనగరం టౌన్: అమృత్ భారత్ పథకంలో భాగంగా విజయనగరం రైల్వేస్టేషన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో విశాఖ జీఆర్‌పీ లైన్స్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరావు ముందస్తుగా స్టేషన్ పరిసరాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల ఆరో తేదీన ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా పనులు ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ను పరిశీలించినట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేస్తున్న సర్పంచ్ ఎర్రయ్యరామస్వామి

కొత్తవలస: మండల కేంద్రానికి చెందిన పిల్లా రాజేష్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద ఆర్థిక సాయం అందజేశారు. తక్షణ సాయంగా రూ.10 వేలను మృతుని భార్య అలేఖ్యకు సర్పంచ్ మచ్చ ఎర్రయ్యరామస్వామి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పేదల పాలిట శ్రీరామ రక్షగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో ఈ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాలపై కేసులు వేసింది టీడీపీ నేతలే..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిరు వ్యాపారులు

- మీరు సాయం చేయకపోగా.. అధికార పార్టీపై నిందలా!
- టీడీపీ నేతలపై చిరువ్యాపారులు మండిపాటు

చీపురుపల్లి: పట్టణంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా వ్యాపారాలు సాగించుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు టీడీపీ నేతలు సాయం చేయకపోగా తిరిగి అధికార పార్టీ నేతలపై ఆరోపణలు చేయడం తగదని చిరువ్యాపారుల సంఘం ప్రతినిధులు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిరువ్యాపారులు కోరుకొండ దాల య్య, లక్ష్మణ, కిశోర్, రాము తదితరులు మాట్లాడా రు. పట్టణంలో చిరు వ్యాపారులకు దుకాణాలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌లకు దక్కిందన్నారు. అయితే టీడీపీ నేతలు చిరు వ్యాపారుల పొట్ట కొట్టేందుకు దుకాణాలపై కోర్టులకు వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. మండల పరిషత్ ఆవరణలో దుకాణాల విషయంలో వైఎస్సార్‌సీపీ నేతలు డబ్బులు వసూలు చేశారని టీడీపీ గరివిడి మండల మాజీ ఎంపీపీ పైల బలరాం అంటున్నారని, ఆ డబ్బులు ఎవరికిచ్చారో ఆయనే చెప్పాలన్నా రు. అవే దుకాణాలను టీడీపీ హయాంలో కూలదోసేందుకు ప్రయత్నించారనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కానీ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత తమకు దుకాణాలు వచ్చాయన్నారు. అంతేకాకుండా ఆ దుకాణాలను తమ డబ్బులతో తామే నిర్మించుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎప్పుడూ తమ పొట్టకొట్టేందుకు చూడలేని, టీడీపీ నాయకులు మాత్రం అలాంటి ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు.

మెట్టు భూముల్లో బిందు, తుంపర సేద్యం మేలు



బిందు, తుంపర సేద్యం యూనిట్‌ను పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ పీడీ

చీపురుపల్లి: బిందు, తుంపర విధానంలో తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పేరిపి గ్రామంలో మంజూరు చేసిన డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ పనితీరును శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో 12.24 హెక్టార్లలో ఏడు మంది రైతులకు బిందు, తుంపర సేద్యం యూనిట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. బిందు, తుంపర విధానంలో అతి తక్కువ నీటి వినియోగంతో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చన్నారు. ప్రధానంగా మెట్ట ప్రాంతాల్లో పండ్లు, కూరగాయల పంటలకు ఈ విధానం ఎంతో దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వీహెచ్ఏ ఆర్.సోనియా తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు



వేంద్రాంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

బొండపల్లి: వరి పంట సాగులో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లికార్జునరావు సూచించారు. మండలంలోని వేంద్రాం, బిల్లలవలస గ్రామాల్లో శుక్రవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా వరి సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏఓ కె.గోవిందమ్మ, ఏఈఓ సంతోష్‌కుమార్, వీఏఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న సర్పంచ్ రామునాయుడు

వేపాడ: ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు అన్నారు. నీలకంఠరాజపురం ఆర్‌బీకేలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా పథకం కింద సకాలంలో సాగుపెట్టుబడి సాయం అందించటంతో పాటు విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం రాయితీపై అందిస్తోందన్నారు. అలాగే పశువులకు 75శాతం రాయితీపై టీఎంఆర్ పశుదాణా అందిస్తోందని, పశువులకు లంపి చర్మవ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే ఇన్‌చార్జ్ సింహాద్రప్పడు, వీఏఏ ప్రసాద్, ఐసీఆర్‌పీజీ రామస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటుహక్కు నమోదు చేసుకోవాలి



విద్యార్థులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న భీశెట్టి బాబ్జీ, తదితరులు

జామి: యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓట్ ఇండియా, సేవ్ డెమోక్రసీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. భీమసింగి బాలాజీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఓటు హక్కుపై చైతన్య సదుస్సు నిర్వహించారు. ముందుగా ఓట నమోదు, ఓటు ఆవశ్యకతను తెలియజేసే కరపత్రాలను విడుదల చేశారు. యువత ఓటుహక్కు, దాని ఆవశ్యకతను తెలుసుకోవాలని కోరారు. విశ్రాంత బ్యాంకు అధికారి పి.ప్రభాకరరావు మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో సరిచూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వయోజన విద్య విశ్రాంత డీడీ రామచంద్రరాజు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఈశ్వర చంద్రప్రసాద్, గోపి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.